# క్రీస్తునందున్న స్వాతంత్ర్యము

## పాఠము - 13

'నా పాపములన్నియు క్షమించబడియున్నవి గనుక, నా యిష్ఠానుసారముగా ప్రవర్తించుటకు నాకు స్వాతంత్ర్యము కలదా?'

మనము 'కృప'కే లోనయిన వారము కనుక, దేవుని సంతోషపరచుటకు ఇక ధర్మశాస్త్రమునకు బద్ధులము కాదని దేవుని వాక్యము స్పష్ఠముగా తెలియజేయు చున్నది. కొంత మంది ఈ స్వాతంత్ర్యమును అవకాశముగా చేసుకొని పాపము చేయుటకు తమ ఇష్ఠానుసారము ప్రవర్తించుటకు అవకాశము కలదని తలంచుచున్నారు.

దేవుని సంతానముగా నున్న ఒక వ్యక్తి తన జీవితములో తనకు గల స్వాతంత్ర్యమును మరియు పరిమితులను గ్రహించుటకు సహాయపడుట ఈ పాఠము యొక్క ఉద్దేశ్యము.

**I.** నా యిష్ఠానుసారముగా ప్రవర్తించుటకు నాకు స్వేచ్ఛ కలదా?

(అ) నీ జీవితములో, వ్యక్తిగతముగా, నీకు నీ నిర్ణయానుసారముగా ప్రవర్తించుటకు నీవు స్వతంత్రుడవు. యోహాను 8:36, Iకొరింధి 6:12, తీతు 1:15

(ఆ) నీవు నిజముగా యేసును నీ రక్షకునిగా అంగీకరించినావు కనుక, నీవు నరకాగ్ని నుండి తప్పించబడినావు. కావున నీవు యేసుక్రీస్తులో నిత్యత్వము కొరకు భద్రపరచబడినావు. కావున నీ క్రియలు ఏవైన, నిశ్చయముగా నీవు పరలోకము చేరెదవు. గలతి 2:16, ఎఫెసి 2:8-9

(ఇ) పాతనిబంధన ధర్మశాస్త్రము క్రింద మనము బంధించబడిలేము.

**II** అయినప్పటికి

అ. యేసుక్రీస్తు నందు మనకు స్వాతంత్ర్యము ఉన్నది. ఆ

## పాఠము - 13

స్వాతంత్య్రము, మనము పాతనిబంధన దర్మశాస్త్ర కట్టుబట్లను బట్టికాక, దేవుని దృష్ఠికి సరియైనదానిని చేయుటకు స్వేచ్ఛనిచ్చుచున్నది. అంతేకాని పాపము చేయుటకు అనుమతిని ఇచ్చుటలేదు. గలతి 5:13

(ఆ) నీ పాప శరీరమును పోషించుకొనుటకు, నీ స్వాతంత్య్రమును ఉపయోగించరాదు. రోమ 6:12c18

(ఇ) దేవుని సేవించుటకే నీకు స్వాతంత్య్రము ఇవ్వబడినది. I పేతురు 2:16

'స్వతంత్రత అనగా శిక్షను తప్పించుకొనవచ్చుననుకొనుచు యుక్తిగా దేవునిని ఎదురించుట కాదుగాని, ఏ తడబాటు లేకుండ, ఏ ఎదురింపు లేకుండ దేవునికి విధేయత చూపించుటకు సంసిద్ధముగా వుండుట.' - మెర్రిల్. సి. టెన్ని.

**III** నాకున్న స్వాతంత్య్రము, వ్యక్తిగతముగా నన్ను ఏవిధముగా ప్రభావితము చేయగలదు?

(అ) నీ స్వంత చిత్తప్రకారము చేయుటకు నీకు స్వేచ్ఛయున్నది. కాని పాపము చేయుటకు నీవు నిశ్చయించుకొనినచో, కలుగబోవు నష్ఠములను తెలిసికొనవలెను.

1. నీవు ఆత్మీయమైన ఫలములను ఫలింపలేవు. యోహాను 15:1-8
2. నిన్ను దేవుడు తన కుమారుని శిక్షించురీతిగా శిక్షించును. హెబ్రి 12:5-11
3. నీవు విత్తినది కోయుటకు దేవుడు నీకు కలుగజేయును. గలతి 6:7-8
4. దేవునితో నీకున్న సహవాసము, మరియు ప్రార్ధనలో నీకున్న నమ్మకము సడలును. కీర్తనలు 66:18, యెషయ 59:12

(ఆ) నీవు ఘనమైన పాత్రగ నున్నను, ఘనహీనమైన

## పాఠము - 13

పాత్రగానున్నను, దేవుడు నీ జీవితమునుండి ఘనతను పొందును. అయితే ఏ పాత్రగానుండవలెనన్న నిర్ణయము నీదే. IIతిమోతి 2:20-21

**IV** నాకున్న స్వాతంత్ర్యము నా ఇరుగు పొరుగు వారిని ఏవిధముగా ప్రభావితము చేయగలదు?

(అ) నీకు ఇష్టమైనను కాకపోయినను, నీ జీవితము మంచికి కాని, చెడుకుగాని సాదృశ్యముగా నుండును. రోమ 14:7

(ఆ) బలహీనడైన నీ సహోదరుని ఆటంకపరచునదేది నీవు చేయకూడదు. Iకొరింధి 8:9-13, రోమ 14:13

(ఇ) అది మంచిదైనను, చెడ్డగా కనపడు ప్రతిదాని నుండి దూరముగా నుండవలెను. రోమ 14:16, Iధెస్సలోనిక 5:22

(ఈ) రక్షించబడిన వారిపట్లను, నశించినవారి పట్లను నీకు మంచి సాక్ష్యము ఉండవలెను. రోమ 14:16.

1. రక్షించబడినవారు అ.కా 6:1-3, 16:1-2
2. నశించినవారు. కొలస్సి 4:5, Iతిమోతి 3:7
3. ప్రభువైన యేసుక్రీస్తు నందున్న మంచి సాక్ష్యము కలిగియుండవలెను. అ.కా 11:22-24, Iకొరింధి 9:19-23

**V** నా స్వాతంత్ర్యమునకు ఉన్న పరిమితులు ఏమి.

నీకు ఇష్టము ఉన్నను లేకపోయినను, విధిగా కొన్ని పనులను నీవు చేయవలసి వచ్చినపుడు, కొన్ని చిక్కు సమస్యలుండును. అప్పుడు నీవు క్రింద ఇవ్వబడిన హెచ్చరికలు సరిగా నున్నవా లేవా అని చూచుకొనవలెను.

## పాఠము - 13

(అ) నా జీవితమును శాసించకూడని అధికారములోనికి ఈడ్వబడుచున్నానా అని గమనించవలెను. Iకొరింధి 6:12

(ఆ) ఈ పని నాకును ఇతరులకును క్షేమకరమైనదా? కాదా? Iకొరింధి 10:23

(ఇ) మంచి మనస్సాక్షితో ఈ పనిని జయము దయచేయుమని దేవునిని అడుగగలనా? కొలస్సి 3:17, అ.కా 24:16, Iకొరింధి 10:31

(ఈ) ఇప్పుడే ప్రభువు రాకడ సమయమైతే, ఈ పనిని బట్టి ప్రభువు ఎదుట సిగ్గుపడవలసి వచ్చునా? Iకొరింధి 1:8, Iధెస్సలోనిక 5:23

(ఉ) ఈ పరిస్థితిలో నన్ను గమనించిన నా సహోదరుడు తన విశ్వాసము విషయము సందేహపడునా? రోమా 14:13-15, రోమ 15:1-2.

(ఊ) రక్షణ లేని వ్యక్తి నేనున్న పరిస్థితిని బట్టి ప్రభువును రక్షకుడుగా అంగీకరించునా? తిరస్కరించునా? Iకొరింధి 10:31-33

(ఎ) నా మనస్సాక్షి ఈ పనిని బట్టి నన్ను గద్దించుచున్నదా? Iపేతురు 3:16, హెబ్రి 13:18, Iతిమోతి 1:5

**VI** ప్రాధమిక ప్రశ్నలు.

(అ) నాకున్న స్వాతంత్ర్యమునకును మరియు ఇతరులతో వ్యవహరించుటకును మధ్య సమతుల్యమును సాధించుట ఎట్లు?

పరిశుద్దాత్మ శక్తితోను, సహవాసముతోను నడచుట ద్వారా మాత్రమే సాధ్యము. IIకొరింధి 3:5-6,17, రోమ 7:6

# పాఠము - 13

ముఖ్యమైన అంశములు

పేరు:..........................................................................................

1. రక్షింపబడిన క్రైస్తవుడిగా, నీ చిత్తానుసారముగా చేయుటకు నీకు స్వేచ్ఛవున్నదా? క్లుప్తముగా వివరించుము.
2. మనకున్న స్వాతంత్ర్యము మనకున్న పరిమితులను నిర్దేశించుచున్నది. క్రింద ఇవ్వబడిన వాక్యములను అనుసరించి ఆ పరిమితులను వివరింపుము.

   అ. గలతి 5:13

   ఆ. రోమ 6:18

   ఇ. I పేతురు 2:16
3. నీవు పాపము చేయుటకు నిర్ణయించుకున్నపుడు, ఆ నిర్ణయమునకు కలుగు ఫలితములు ఎట్టివి?

   అ

   ఆ

   ఇ

   ఈ
4. నీ జీవితము వలన దేవునికి ఘనత కలుగును ............................................ పాత్రగానైనను లేక ................................................ పాత్రగానైనను.
5. ఏ నాల్గు విధములుగా నీకున్న స్వాతంత్ర్యము, ఇరుగు పొరుగు వారిని ప్రభావితము చేయును.
6. రక్షించబడిన వారి పట్లను నశించిన వారి పట్లను నీకు మంచి మనస్సాక్షి ఉండవలెను. కారణము తెల్పుము.

## పాఠము - 13

7. నీకున్న వ్యక్తిగత స్వాతంత్ర్యమునకున్న ఏడు పరిమితులను తెల్పుము.
8. నీ స్వాతంత్ర్యము విషయములో పరిశుద్ధాత్మకున్న పాత్ర ఏమి?
9. ఈ పాఠము యొక్క సారాంశమును క్లుప్తముగా వివరింపుము.

ముఖ్యమైన కంఠత వాక్యములు (పేజి వెనుక వ్రాయుము)
గలతి 5:13, రోమ 15:1, Iకొరింధి 10:31

అవును/కాదు ప్రశ్నలు

1. ఒక క్రైస్తవుడు దేవుని సంతోషపరచుటకు కొన్ని 'మూల సూత్రములు' ఏర్పరచబడినవి.
2. ఇతరుల మీద నీ ప్రవర్తన ఎటువంటి ప్రభావము చూపినను నీవు నీ ఇష్టానుసారముగా ప్రవర్తించుటకు స్వతంత్రము కలిగియున్నావు.
3. నీ ప్రవర్తన ఏలాగున్నను అది ఇతరుల మీద ప్రభావము చూపదు.

ఈ పాఠము లో గాని, ఇతర పాఠములలో గాని ఏదేని సందేహములున్నచో తెలుపవలసినది.

7. నీకున్న వ్యక్తిగత స్వాతంత్ర్యమునకున్న ఏడు పరిమితులను తెల్పుము.
8. నీ స్వాతంత్ర్యము విషయములో పరిశుద్ధాత్మకున్న పాత్ర ఏమి?
9. ఈ పాఠము యొక్క సారాంశమును క్లుప్తముగా వివరింపుము.
ముఖ్యమైన కంఠత వాక్యములు (పేజి వెనుక వ్రాయుము)
గలతి 5:13, రోమ 15:1, ఒకొరింధి 10:31

అవును/కాదు ప్రశ్నలు
1. ఒక క్రైస్తవుడు దేవుని సంతోషపరచుటకు కొన్ని 'మూల సూత్రములు' ఏర్పరచబడినవి.
2. ఇతరుల మీద నీ ప్రవర్తన ఎటువంటి ప్రభావము చూపినను నీవు నీ ఇష్టానుసారముగా ప్రవర్తించుటకు స్వతంత్రము కలిగియున్నావు.
3. నీ ప్రవర్తన ఏలాగున్నను అది ఇతరుల మీద ప్రభావము చూపదు.

ఈ పాఠము లో గాని, ఇతర పాఠములలో గాని ఏదేని సందేహములున్నచో తెలుపవలసినది.